# ఆ తల్లికేం కావాలి?

## - విహారి

దోసిట్లో ఎవరో అమృతం పోసినట్లుగా వుంది నాగరత్నంకి. మనసు ఆనం దంతో పొంగిపోతోంది.

ఇవ్వాళ మంగళవారం. శుక్రవారం నాటికి వచ్చేస్తారట. గురుస్వామి ఉత్తరం రాశాడు. వాడూ, భార్య రాధమ్మా, పిల్లలు వెంకట్, వైదేహీ...వస్తున్నారు. మన వడూ, మనవరాలూ... తాను చూసినప్పుడు వాళ్లు నాలుగూ, రెండు తరగ తులు చదువుతున్నారు. ఇప్పుడు తొమ్మిదీ, ఏడూ తరగతుల్లోకొచ్చారుట. ఏదీ- వాడొచ్చి వెళ్లటమే ఏ ఏడాదికో ఒకసారి. క్రితంసారి- ఏణ్ణర్థం క్రితం వచ్చాడు.

తనకు చాలా జాగ్రత్తలు చెప్పాడు. పెద్ద కొడుకు కదా మరి! "అమ్మా! నేను మళ్లీ మళ్లీ చెప్తున్నానని ఏమీ అనుకోకు. ఒక్కదాన్ని ఈ పూటకేం చేసుకుంటాన్లే అని ఇలకరుచుకు పడుకోకు. నీ ఆరోగ్యం చాలా ముఖ్యం. రాధ మరీ మరీ చెప్పమన్నది. రాత్రిళ్లు ఆ తినే టిఫిన్ బద్ధకించి చేసుకోకుండా పూటలు కడపొద్దని, వంట్లో ఏ మాత్రం నలతగా వున్నా డాక్టర్‌కి చూపించుకో. ఆయన చెప్పే మందులు కొనుక్కుని వేసుకో"

హాలుకీ, వంటింటికీ మధ్య గుమ్మంమీద కూర్చుని మాట్లాడుతూనే ఉన్నాడు స్వామి. తన కెందుకో ముకుపుటాలు అదరసాగినై. ఆప్యాయ తలంటే అంతేనేమో? మనసు తనకు తెలీకుం డానే పులకించిపోతుంది.

"అద్దెల డబ్బు సరిగా రాకపోతే నీ నోరెండగ ట్టుకోమాకు. కౌసల్యత్త వాళ్లింట్లో నుంచి ఫోన్ చేయించు. పంపిస్తాను. అత్తకి నేనూ చెప్పవె ళ్లాను డబ్బవసరమైతే సర్దుతూ వుండమని. ఇబ్బంది పడకు"

ఇట్టా సాగాయి వాడి మాటలు "పిచ్చి నాగన్న. వాడికి నేనంటే ప్రాణం' అనిపించింది.

తన ఆలోచన పాత సంగతులవైపు మళ్లు తుంటే, వాడే మళ్లీ అన్నాడు. "లంకంత కొంప. నాలుగు పోర్షన్లు. అంతా తలనొప్పి వ్యవహారం. ఈ తలనొప్పి అంతా నీకు తప్పించాలని సీరియ స్‌గా ఆలోచిస్తున్నాను. ఇంటిని ఏదో ఒకటి చెయ్యాలి"

తాను తలెత్తి ఆశ్చర్యంగా స్వామికేసి చూసింది. ఏమిటి నీ ఉద్దేశ్యం అన్నట్టు.

"అవును. తమ్ముడితో మాట్లాడాలి. చెప్తాను" అని విషయాన్ని అక్కడ ఆపేశాడు.

ఆ రెండోవాడు- శేషు. వాడిది అదో తరహా. ఎదురుపడితే కుడుములు చేతిలో పెట్టేరకం. నాలుగేళ్ల క్రితం మొహం చూపించాడు. తనని ఢిల్లీ తీసుకువెళ్లటం ఖాయం. "అన్నయ్యకి చెప్పి నీకే ఇంటి ఝంఝాటం లేకుండా చేస్తా"నన్నాడు.

ఏదీ. ఇవ్వాళ్టివరకూ తిరిగి చూసిన పాపాన పోలేదు.

వాడి భార్య రమణి సరేసరి. మాటకి ముందు 'మాకు ముగ్గురూ ఆడపిల్లలు. వీళ్లని గడపలు దాటించేసరికే మా పనయిపోతుంది' అని వొకటే నిర్వేదం కుమ్మరిస్తుంది.

"ఊళ్లంబడి తిరగాలంటే అయ్యేపనా అత్తయ్యా. దూరాభారం. ఇల్లు కదలకుండానే దేశరాజధానిలో బతుకు దుర్భరంగా వుంది. ఒక్కసారి ఈ పిల్లలకేమన్నా కావాలని ఏ కరోల్ బాగో పోయొచ్చేసరిగీ వేలకి వేలయిపోతాయి. మళ్లీ కొనేవన్నీ పేవ్‌మెంట్ మార్కెట్ సరుకే" అని తన ఘోష చెప్పుకొస్తుంది.

వాళ్లని చూసీ నాలుగేళ్లయింది అనుకుంది నాగరత్నం.

స్వామి ఉత్తరాన్ని మళ్లీ చదువుకుంది.

పక్కింట్లో సందడి కుదిపింది. ఆ యిల్లే కౌసల్య వాళ్లది. ఇవ్వాళ ఉదయంనుంచీ సంద డిగానే వుంది.

కౌసల్యకీ విషయం చెప్పినట్లూ వుంటుంద నుకుని, వీధి తలుపు తాళంవేసి కదిలింది నాగ రత్నం.

కౌసల్యవాళ్ల ఇల్లంతా కోలాహలంగా వుంది.

కౌసల్య కొడుకూ కోడలూ విజయ్, మహే శ్వరీ, వాళ్ల ఇద్దరు పిల్లలు అశోక్, ఆనంద్, కూతురూ అల్లుడూ కరుణా, సుధాకర్, వాళ్ల పిల్లలు రాణీ, వాణీ. తెలతెలవారుతుండగా అమె రికా నుంచి దిగారు.

నాగరత్నం వచ్చేసరికే వాకింగ్‌లూ, జాగిం గ్‌లూ అయినాయట. జ్యూస్‌లు తాగుతున్నారు.

పలకరింపులూ, పరామర్శలూ అయినై.

సుధాకర్ అన్నాడు "మా అత్తయ్యగారు చెప్తూవుంటారు మీ చేతి కాఫీ అద్భుతంటకదా. నాకు కాఫీ చాలా ఇష్టం ఆంటీ. మీరు చేసివ్వకూ డదూ" అని.

అతని కలుపుగోలుతనానికి ఆనందపడింది నాగరత్నం.

కౌసల్య కూడా "ఇవ్వాదినా. డికాషన్ రెడీ..." అంటూ ఆమెని కిచెన్‌లోకి ఆహ్వానించింది.


కబుర్లు సాగుతుండగానే ఒక్కొక్కరూ స్నానాలు పూర్తి చేశారు. ఈలోగా కౌసల్యా నాగ రత్నం కలిసి టిఫిన్ తయారు చేసే కార్యక్ర మంలో పడ్డారు.

ఉత్సాహంగా ఒకరిమీద ఒకరు జోక్స్ వేసు కుంటూ టిఫిన్ చేస్తున్నారు. విప్పారిన కళ్లతో పిల్లల్నీ, రెండు జంటల్నీ చూస్తూ కూర్చుంది నాగరత్నం.

అందం, ఆరోగ్యం కుప్పపోసినట్లనిపిం చింది. ఆహ్లాదంగా వుంది వాతావరణం.

"ఇప్పుడే ఈయన డుంబూ అమ్మా. నీ పెస రట్టూ ఉప్మాల్లాంటి వాటితో యూయస్ తిరిగి వెళ్లేసరికీ...ఓ గాడ్...మా ఇంటి దర్వాజాలు మార్చుకోవాల్సి వస్తుంది" అంది కరుణ.

"అవునవును" అన్నారు రాణీ వాణీ. అందరూ నవ్వారు. భార్యాపిల్లల వైపు గుర్రుగా చూశాడు సుధాకర్.



"అసలే పుట్టిల్లు. ఆపైన ఎగ్రెసివ్. కరుణకి కరుణంటే తెలీకుండా పెంచారత్తయ్యా" అన్నాడు సుధాకర్.

"అయినా- తన కూతుళ్లని మా సిస్టరెలా పెంచుతుందో అర్థం కావడంలేదా. చూడు నీ కూతుళ్లు పట్టుపరికిణీ, జాకెట్లలో తెలుగుదనాన్ని విరబూయిస్తున్నారు. కరుణ క్రెడిటే కదా!" అన్నాడు విజయ్.

"అదంతా వాళ్ల అమ్మమ్మ ముచ్చటలెండి" అన్నది మహేశ్వరి.

టిఫిన్లు అవుతుండగా చెప్పారు కరుణా, మహేశ్వరీ- ఒక జంట అత్తగారింటికి కర్నూలూ, ఒక జంట అమ్మగారింటికి కరీంనగరూ- అప్పుడే బయల్దేరుతున్నట్టూ, తిరిగి ఆ మర్నాడే వచ్చేస్తున్నట్టూ.

"అదేమిటి? అక్కడింకో నాలుగు రోజులుండి రావచ్చుగదర్రా?" అన్నది పక్కగదిలోని ముసలావిడ. ఆవిడ కౌసల్యా తల్లి. ఎనభై ఏళ్ళావిడ. పైగా పక్షవాతం. ఆమెకి కౌసల్యా ఒక్కతే కూతురు. కొడుకులు లేరు. ఆమె సంరక్షణ బాధ్యతంతా కౌసల్యాదే. ఆమె ఆ ఇంట్లో చిన్నా పెద్దా అందరికీ అమ్మమ్మే!

"అది కాదులే అమ్మమ్మా! పిల్లలూ మేమూ కూడా అత్తయ్యా దగ్గరే ఎక్కువ రోజులుండాలనుకున్నాం" అన్నది మహేశ్వరి.

"బాగుంది! సంతోషం. మీ వీలునుబట్టి చూసుకోండి" అన్నదావిడ.

'ఎంత ముచ్చటగా వుందీ వాతావరణం!" అనుకుంది నాగరత్నం. వాళ్లందర్నీ అలా చూస్తూ, ఆ కేరింతల్నీ, చల్లని మాటల్నీ వింటుంటే- ఆమెకు కడుపు నిండినట్లయిపోయింది. అవ్యక్త మధురభావాలు మనసుని ముప్పిరిగొన్నాయి.

కార్లు బయల్దేరి వెళ్లినై. పది గంటలు కొట్టింది గడియారం.

తల్లికి మజ్జిగ గ్లాసందించి, టిఫిన్ ప్లేట్ నాగరత్నంకిచ్చింది కౌసల్య. తానూ తీసుకుంది.

ముగ్గురూ ముసలావిడ గదిలోకి చేరేరు. కబుర్లు మొదలైనై.

"అవునే రత్నం. అన్ని వాటాల్లో అద్దెవాళ్లున్నారటే మీ ఇంట్లో?" అడిగింది ముసలావిడ.

"ఆ.. ఉన్నారు. వాళ్లతోనే నా అవస్థంతా. ఒకాయనేమో లాయరు. అద్దె సరిగా ఇవ్వడు. అన్నిటికీ నే కోర్టుకి పోతా అంటాడు. ఇంకొకాయనేమో- తన వాటాలో ఇంకో పడుచు జంటని దించాడు. ఆయన మేనల్లుడుట. అదేమంటే ఎగ్రిమెంటేదీ అంటాడు. మిగిలిన ఇద్దరూ ఉండీలేని సంసారాల వాళ్లు. ఇదిగో ఈ ఇంటి భాగోతానికే నన్ను కట్టిపడేశారు నా కొడుకులు. వాళ్లు రాలేరు. నన్ను తీసుకుపోరు. కుక్క కాపలా అని ఎవరో ఎగతాళి చేశారామధ్య. ఇదీ నా పరిస్థితి" అని క్షణం ఆగి చెప్పింది. "అన్నట్టు మా స్వామీ పిల్లలూ శుక్రవారం వస్తున్నారు. అది చెబుదామనే నే వచ్చిందసలు"

"అట్టాగా. బాగుంది" అన్నది ముసలావిడ. కౌసల్యా అదే మాట అన్నది.

హాల్లో ఫోన్ మ్రోగింది. లేచివెళ్లి చూసింది కౌసల్య.

"నీకే రత్నం. అబ్బాయి స్వామి" అని పిల్చింది.

నాగరత్నం రిసీవరందుకుంది.

త్వరత్వరగా మారసాగేయామె ముఖ కవళికలు. కౌసల్య పరీక్షగా చూస్తూ నిలబడింది.

మాటలు అయినై. ఫోన్ పెట్టేసి దీర్ఘంగా నిట్టూర్చింది నాగరత్నం. ఆమె కళ్లల్లో నిరాశ.

"నేనేమో పిల్లలో పిల్లలో అనుకుంటూ వాళ్లకోసం మొహం వాచి కూర్చుంటాను. వాళ్లేమో ఇదీ వరస" అని ఆగి, తలవంచుకుని, "ఈసారి తప్పకుండా వస్తారని ఆశపడ్డాను. రాధమ్మనీ పిల్లల్నీ తీసుకురావటం లేదుట. అదీ వార్త" అన్నది.

కౌసల్య, ముసలావిడా కూడా నిట్టూర్చారు. వాతావరణం గంభీరంగా మారింది. ఎవరి ఆలోచనల్లో వాళ్లు పడ్డారు.

కాఫీలు తాగారు. లోకాభిరామాయణం సాగింది.


ఆ తర్వాత, కౌసల్య పిల్లలు తెచ్చిన అమెరికా వస్తువులు చూపింది నాగరత్నంకి. కౌసల్య మోకాళ్లనొప్పులనీ, స్పాండిలైటిస్ అనే కుర్చీలో వేసుక్కూర్చునే సీటులాంటి జాకెట్ ఏదో తెచ్చింది కోడలు. ముసలావిడకి రజాయిలాంటిది తెచ్చారు.

కిచెన్‌లోకి ఒక మైక్రోవేవ్, డీవీడీ ప్లేయర్ కూడా తీసుకువచ్చారు. నాగరత్నం ఆలోచనల్లో కౌసల్య సంతానం, సంసారం- ఆమె పొందుతున్న ఆనందం...ఇవే వలయాలు సృష్టిస్తున్నాయి. వారికి ఈమె పట్లవున్న ప్రేమానురాగాలూ, గౌరవం, ఈమెకి వారిపట్లగల వాత్సల్యం అన్నీ వారి మాటల్లో చేతల్లో ప్రతిఫలించిన తీరుకి నాగరత్నం చాలా చలించింది. 'పిల్లలంతా రత్నమాణిక్యాలు. అదృష్టం' అనుకుంది. ఆ వెంటనే 'ఎన్ని పనులున్నా సరే డిశంబరొచ్చిందంటే ప్రతి ఏడూ ఇండియా వచ్చేస్తారు వీళ్లకోసం. అభిమానం, ప్రేమ అంటే అలా వుండాలి' అనీ అనుకుంది. ఆ రాత్రి- నాగరత్నంకి కలత నిద్రతోనే గడిచింది.



## నిజమేనా?

విక్రమ్-శ్రియ జంటగా 'మల్లన్న' తమిళ, తెలుగుల్లో భాషల్లో రాబోతోంది. ఇందులో శ్రియ ఓ సన్నివేశంలో 4 కోట్ల రూపాయల విలువైన నగలు ధరించి కనిపిస్తుందిట. రోల్డుగోల్డు నగలు కాకుండా బంగారు నగలే, అవి కూడా అద్దెకి తీసుకోకుండా ఏకంగా కొనేసాట్ట ఆ చిత్ర నిర్మాత. అఫ్‌కోర్స్, సీనయిపోయాక ఆయనే ఇంటికి తీసుకుపోతాడు. అది వేరే సంగతి. అయితే ఇంత విలువైన నగలు ధరించి నటించినందుకు శ్రియ తెగ మురిసిపోతోందిట.




***

కొడుకులూ కోడళ్లూ పిల్లల గురించిన ఆలోచనలే సాగుతున్నై నాగరత్నంకి. బతికినంతకాలం ఈ యింటికాపలా తప్పదా అనే దిగులు ఎక్కువవుతోంది. స్వామి అన్నట్టు ఇంటిని ఏదో ఒకటి చేసేస్తే...? ఈ ఊహ కూడా ఆమెని చలింపజేస్తోంది.

ఇది తమ కష్టార్జితం. పిల్లల్ని పెంచినట్లే అంచెలంచెలుగా తానూ భర్తా కష్టపడి వృద్ధిచేశారు దీన్ని. ముందు స్థలం, ఆ తర్వాత నాలుగు గదుల ఇల్లు. ఆ తర్వాత ముందూ వెనకా రెండేసి గదులు, ఆ తర్వాత మరో వరుసగా నాలుగు గదులు- ఇలా పెంచిన తమ శ్రమ ఫలితం ఇది- అనిపించింది.

నాగరత్నం తలపుల్ని భంగపరుస్తూ వచ్చాడు లాయర్. "బోర్‌లో అసలు నీళ్లు రావటంలేదు మేడమ్. దాన్ని అర్జంటుగా బాగు చేయించాలి.

ఈలోగా ట్యాంకర్ తెప్పించాలి'' ఆయన పక్కగా ఇతర వాటాల వాళ్ళూ ఉన్నారు. బోర్ పని అనేసరికీ గుండెల్లో గాలం పడింది. గతంలోని అనుభవాలూ, కష్టాలూ గుర్తుకొచ్చాయి.

క్షణాల్లోనే తెప్పరిల్లి "సరే ఏం చేస్తాం. ట్యాంకర్ చెప్పండి. కొంచెం మీరే ఆ మెకానిక్‌నీ పిలిపించండి. చూపిద్దాం'' అన్నది. వాళ్లు వెళ్లిపోయారు. ఆమె అలాగే కూర్చుండిపోయింది.

ఈ ఇంటికేదన్నా రిపేర్ వచ్చిందంటే చాలు తనకి టెన్షన్. ఈ సమస్యలన్నీ తన నెత్తికి కట్టి కొడుకులిద్దరూ చెరో నగరం పోయి కూచున్నారు. విసుగొచ్చింది నాగరత్నంకి.

తల తిరుగుతున్నట్టనిపించింది. కళ్లు మూసుకుని పడుకుంది.

సాయంత్రం వరకూ తగ్గలేదు. వీధి చివరే డాక్టరు. వెళ్లి చూపించుకుంది. బీపీ అన్నాడు. టాబ్లెట్స్ రాసిచ్చాడు. కొని వేసుకుంది. తలుపు దగ్గరకి వేసి పడుకుంది. కౌసల్య వచ్చి లేపితే లేచింది.

జరిగిందంతా చెప్పింది నాగరత్నం. "తిండీ తిప్పలు లేకుండా పడుకుంటే ఎట్లా? నీరసం రాదూ?'' అని మందలించి తనతో తీసుకెళ్లింది కౌసల్య. తమ పిల్లలున్నన్నాళ్లూ తన ఇంట్లోనే వుందువుగాని అని బట్టల బ్యాగూ తీసుకుని కదిలింది. నాగరత్నంకి ఆ ఆదరణకి కళ్లు చెమ్మగిల్లినై.

ఇంటికి రాగానే ఇంత మజ్జిగ అన్నం రసం తాగించింది. ప్రాణం లేచి వచ్చినట్లయింది నాగరత్నంకి.

హాల్లో పెద్దవాళ్లూ. పిల్లలూ కలిసి కేరమ్‌లో మునిగి తేలుతున్నారు. కౌసల్యతో కిచెన్‌లోకి కదిలింది నాగరత్నం.

అటు వాళ్లకీ, ఇటు వీళ్లకీ- హాలూ, కిచెనూ రెండూ సమయస్ఫురణ లేకుండా చేసినై. ఆ వాతావరణం ఇంటికే శోభని కూర్చుతుంటే, ఆ శోభ నాగరత్నం కళ్లల్లో మెరుస్తోంది.

★★★

శుక్రవారం వచ్చింది. ఉదయంనుంచే నాగరత్నం ఎదురుచూపులు మొదలు. ఏడుగంటలకల్లా రావలసిన స్వామి పదయినా రాలేదు. ట్రైన్ లేటయివుంటుందనుకుంటూ, వంట మొదలెట్టింది. అన్నం వండి, స్వామికిష్టమైన దొండకాయ వేపుడూ, వంకాయ కొత్తిమీర కలిపి పచ్చడి చేసి, సాంబారు పెట్టింది. వేడివేడిగా అప్పడ వేసి ఇవ్వచ్చని అప్పడాలు తీసి పక్కన పెట్టుకుంది. పెరుగు తోడుకుందో లేదో చూసింది. అమ్మ మనసులా వెన్నతో కలగలసి మీగడకట్టి, గడ్డగా తోడుకుని వుంది పెరుగు. తృప్తిగా ఊపిరి పీల్చుకుని కూర్చుంది. ఆమె మనసంతా ఉద్విగ్నంగా వుంది. సంబరంగా వుంది. పన్నెండు...ఒంటిగంట...రెండు. సమయం గడుస్తోంది. స్వామి రాలేదు.

కౌసల్య వచ్చింది- స్వామి ఫోన్ చేశాడంటూ. అతనసలు ముంబైనుంచీ బయల్దేరలేదుట. ఏదో అత్యవసరమైన పని వచ్చిందట. రాలేకపోతున్నానని నీకు చెప్పమన్నాడని కబురు.

నాగరత్నంకి నోట మాటరాలేదు. కళ్లల్లో నీరు ఉబికింది. కౌసల్యవంటి ఆత్మీయురాలికి కూడా తన నిరాశని చెప్పుకోలేకపోయింది. వేదాంతిలా పెదవులమీద పేలవమైన చిరునవ్వు.

నాగరత్నం పరిస్థితిని కౌసల్య అర్థం చేసుకోగలదు.


అందుకే ఆమెని తన ఇంటికే తీసుకువెళ్లింది.

పిల్లల్లో పిల్లగా కలిసిపోయి ఆనందంగా వుంది నాగరత్నం. రోజులు క్షణాల్లా గడిచిపోయాయి.

కౌసల్య సంతానం అమెరికా తిరిగివెళ్లిన మర్నాడు తన ఇంటికొచ్చింది నాగరత్నం. ఇంట్లోనూ, ఆమె మనసులోనూ మామూలు వెలితి.

ఆ నెలాఖరుకు, ముంబైనుంచీ స్వామీ, ఢిల్లీనుంచి శేషూ ఒకేసారి ఊడిపడ్డారు. చాలా పరిణామాలు వెంటవెంటనే సంభవించాయి. ఇల్లు బిల్డర్‌కిచ్చేశారు డెవలప్‌మెంట్‌కోసం. ఒప్పందం కాగితాలమీద సంతకాలు పెట్టమన్నచోటల్లా పెట్టేసింది నాగరత్నం. చూపుల్ని అడ్డుకున్న కన్నీటి తెరని తానే కష్టంమీద చెరుపుకుంది. అద్దెలవాళ్లని ఖాళీ చేయించే బాధ్యత కూడా బిల్డరే తీసుకున్నాడు. ఆయనకి అంగబలమూ, అర్థ బలమూ- రెండూ ఎక్కువే మరి! మొత్తం ఇరవై నాలుగు అపార్ట్‌మెంట్లు వస్తాయి. తమకు మూడు తీసుకున్నారు. స్వామీ, శేషూ, తానూ- ముగ్గురికీ ఒక్కొక్కరికి ఒకటి!


నాగరత్నంకి తాత్కాలికంగా దగ్గర్లోని మరో ప్రాజెక్ట్‌లో ఒక ఫ్లాట్‌ని ఇచ్చాడు బిల్డర్. ఆమె నివాసాన్ని అక్కడికి మార్చారు. కొడుకులే కావలసిన ఏర్పాట్లు చేశారు. ఆమె ఎకౌంట్‌లో ఒక లక్ష రూపాయలు వేసి, చేతికొక పదివేలు ఇచ్చారు. జాగ్రత్తలు చెప్పి, ప్రాజెక్ట్ అయ్యేవరకూ పర్యవేక్షణ



## రోబో లాగే రిక్షా

చైనాలో వూయులూ అనే రైతు చెత్తనుంచి తీసిన వైర్లు, మెటల్, స్క్రూలు, మేకులతో ఒక రోబోని తయారు చేసాడు. ఆ రోబో లాగుతున్న రిక్షాలో వెళ్లి అతను తన పొలం పనులు చూసుకుంటున్నాడట!

-తటవర్తి



..ాధ్యతని ఒప్పజెప్పారు. ప్రత్యేకించి తమ మూడు అపార్ట్‌మెంట్స్‌నీ ..క్కగా తయారు చేయించే పూచీ ఆమెది! స్వామీ, శేషూ వెళ్లిపోయారు.

ఈ మార్పు వలన ఇప్పుడు కౌసల్యకి కూడా కొంచెం దూరమయింది ..ాగరత్నం. ఇదివరకటిలా రోజూ కలుసుకునే అవకాశం లేకుండా ..ోయింది. ఈ బాధ్యతల్నుంచీ, బంధాల్నుంచీ బయటపడాలని వాంఛిస్తు ..్నకొద్దీ అవి తనని ఇంకా ఎక్కువగా చుట్టుకుపోవటం ఎంత చిత్రంగా జరు ..తోందో అర్థమైంది నాగరత్నంకి. ఈ బాధే ఆమెను కుంగదీయసాగింది. ..మె మనసు పిల్లల సాన్నిహిత్యానికి తపించసాగింది.

నెలలు గడుస్తున్నై. స్వామే అడపాదడపావచ్చి బిల్డర్‌తో మాట్లాడుకుని ..ళ్తున్నాడు. డబ్బు లావాదేవీల గురించి అతను చెప్పినా, విని ఊరుకుం ..ంది నాగరత్నం. తల్లికి సలహాలిచ్చి వెళ్తున్నాడు స్వామి.

నాగరత్నంకి పగలు బిల్డింగ్ పనులతోనూ, నిద్రలేని రాత్రుళ్లు ఆలోచన ..లతోనూ గడుస్తున్నాయి. అపార్ట్‌మెంట్లు తయారైనాయి. దంపతులిద్దరూ వచ్చి, హడావిడిగా గృహప్రవేశం అయిపోయిందనిపించి, ఆ మర్నాడే తిరిగి వెళ్లిపోయారు. ఆ రెండు ఫ్లాట్స్‌నీ అద్దెకూ ఇచ్చుకున్నారు.

రమణి "ఇంక మీ స్వంత ఫ్లాట్‌లో మీరు ఏ చింతాలేకుండా హాయిగా ఉండండత్తయ్యా" అంటే, రాధమ్మేమో "ఫ్లాట్‌లో అన్ని సౌకర్యాలూ వున్నై. ఫోనూ వచ్చింది. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ వుండడత్తయ్యా" అంది. మాటవరసకి కూడా తనని తమతో రమ్మనలేదు- ఏ కోడలూ కూడా. కొడుకులూ ఆ ప్రస్తావన తేలేదు. ఈ వ్యథే నాగరత్నంని కుంగదీయసాగింది.

***

ఆరోజు-

పగలల్లా చివరలందని తలపుల్లోనో గడిపింది నాగరత్నం. పిల్లల మధ్య బతకాలనే కోరిక తీరే దారి కనబడకపోవడంతో- ఒంటరితనం ఆమెని వేధిస్తోంది. రాత్రి ఎనిమిది దాటింది. ఢిల్లీకి ఫోన్ చేసింది. శేషే తీశాడు. కుశల ప్రశ్నల తర్వాత "పిల్లల్ని చూడాలని వుందిరా!" అని మొదలెట్టి "నన్ను కొన్నాళ్లు ఢిల్లీ తీసుకువెళ్లరా శేషూ" అని నోరు తెరిచి అడిగేసింది.

తల్లి కన్నీళ్లు పెట్టుకుంటున్న వైనం శేషుకి తెలుస్తూనే వుంది. ఫోన్‌ని రమణికిచ్చాడు. ఆమె లైన్‌లోకొచ్చింది. "పసిపిల్లలా ఇదేంటత్తయ్యా మీరు. మిమ్మల్నిక్కడికి తీసుకొచ్చి ఉంచుకోవటం కష్టం. మేమూ రాలేము. ఆ విషయం వదిలేసి హాయిగా ఉండండి" అని ఫోన్ పెట్టేసింది.

కలత చెందిన గుండె చాలాసేపు కన్నీరు వర్షించింది.

పది గంటలయింది. స్వామికి ఫోన్ చేసింది నాగరత్నం.

తల్లి మాటలు వే. ఆ మాటలకి అతనికి కోపమొచ్చింది. "ఏమైంది ప్పుడు? ఎందుకలా పేడిస్తావ్. ఇక్కడికొచ్చి ఏం చెయ్యాలి నువ్వు? మేమే ఛస్తున్నాం. అక్కడ నీక్కావాల్సిన సమస్త సౌకర్యాలూ, ఏర్పాట్లూ చేసే వచ్చాం కదా! ఇంకా ఏమన్నా కావాలంటే చెప్పు..." ఇలా సాగింది అతని విసుగు. చివరికి ఏవేవో అని, తనని తాను తిట్టుకుని ఫోన్ పెట్టేశాడు.

నాగరత్నంకి తన పరిస్థితి పూర్తిగా అర్థమైపోయింది.

కడుపు రగిలిపోయింది. గుండె మండుతోంది. చీకటి మధ్యన నిలబడిపోయింది. విషాదం ప్రవహిస్తూనే వుంది.

మర్నాడు- ఉదయం పదిగంటలవేళ,

నాగరత్నం ఇంటికి వచ్చిన కౌసల్య- తనకి కనిపించిన దృశ్యం చూసి దిగ్భ్రమ చెందింది. తల దిమ్మెక్కిపోయింది.

***

ఎన్నో రోజులేమీ గడవలేదు కానీ, ఇప్పుడు-

మానసిక రోగుల ఆశ్రమంలో తురాయి చెట్టుక్రింద నాగరత్నం 'రాళ్లూ రప్పలూ, పిల్లలూ పెద్దలూ, దేవుడూ దయ్యమూ...అందరూ ఒక్కటే' అనీ 'పారిపోవటంకన్నా చచ్చిపోవటం మిన్న...' వంటి తత్త్వాలు పాడుకుంటూ పిచ్చిగా నవ్వుతోంది.

అక్కడ, ముసలావిడ కౌసల్యతో అంటోంది. "కొడుకులిద్దరూ వాళ్ళేం అనుకున్నారో అదిచ్చారు రత్నంకి. పాపం ఆమెకేం కావాలో అది యివ్వలేకపోయారు. రవ్వంత అనురాగం, గోరంత సాన్నిహిత్యం దగ్గలేదు. ఏమైనా వాళ్లు చేసింది చాలా తప్పు..."

"బతుకే పెద్ద తప్పొప్పుల పట్టిక కాదూ" అనుకుంది కౌసల్య.

పైకి మాత్రం ఏమీ అనలేదు!!

✻



## నమ్మకం!

ఐశ్వర్యారాయ్‌కి 35 ఏళ్లు దాటిపోతున్నా ఇంకా 'తల్లి'గా మారే సూచ ..లేమీ కనిపించడంలేదు. అయితే బచ్చన్ కుటుంబం జ్యోతిష్యం ప్రకారం 2011 డిసెంబర్ నుంచి 2014 జూలై మధ్యన ఆ ఇంట్లో పుట్టే బిడ్డకి ..ాత్రం మహర్జాతకం కలుగుతుందని చెప్పుకుంటున్నారు.

